# గురుబ్రహ్మ... గురుర్విష్ణు...

## ఆదూరి సావిత్రి

"గురుబ్రహ్మ.... గురుర్విష్ణు... గురుదేవో మహేశ్వరః..." పిల్లలకు పాఠ్యాంశంగా వున్న శ్లోకాన్ని శ్రావ్యమైన కంఠంతో చదివి, వాళ్ళకు అర్థాన్ని వివరిస్తున్న... భర్తవైపు అడ్మయిరింగ్‌గా ఓ చూపు విసిరి, చిరునవ్వుతో తన పనులు చేసుకుంటోంది పద్మ.

"అమ్మగోరూ... పిల్లకెళ్ళిపోతే... ఆ ఇల్లు కూడా చిమ్మేసి, ఇంటికెళ్ళిపోతాన్నేను. మా చెల్లికి రోజు తాం బూలాలెట్టుకుంటున్నారు. నేను తొరగా పోవాలి" తోమిన గిన్నెల్ని వంటింటి గడప ముందు బోర్లిస్తూ అన్నది ముత్యాలు.

"నువ్వెళ్ళిపోవే. ఆ ఇల్లు నేను చిమ్ముకుంటాలే. ఇవ్వాళ స్కూలుకి సెలవు. అందుకని పిల్లలు రోజు ఓ గంట ఆలస్యంగా వెడతారిళ్ళకి" అంటూ ముత్యాల్ని పంపేసింది పద్మ.

"మాడు... రైటింగ్ అందంగా... స్పష్టంగా అర్థమయేలా వుండాలి. మాటమాటకీ మధ్యన కాస్త ఎడం వుంచి రాయి...

'రాత బావుంటేనే... రేపొద్దున తలరాత'కూడా బావుంటుంది"

ఇదిగో సీతా... నిన్నటి పాఠం బాగా చదివావా?

తలతిప్పి చూస్తున్నవాళ్ళ చూపుల్లోకి పాకివస్తున్న చులకన భావం ప్రభాకర్ మనసును తాకింది. . ఇలా పిలవంగానే వచ్చేసి... పైగా పద్మను కూడా తీసుకొచ్చి ఎంత పొరపాటు చేశాడు తను! ఎవరూ వచ్చి తమను కూర్చోమనలేదు..

పుస్తకం ఇక్కడ పెట్టి, చూడకుండా రాయి... రాసూ... ఏమిట్రా? లెక్క అర్థంకావట్లేదా? ఇలా ప్రక్కగా. నేను చెపుతాను. ప్రవీణ్ చూడకుండా ఇరవై ఎక్కాలు చెయ్యి. ఎక్కాలురాకపోవడంచేత నువ్వు లెక్కలు సరిగ్గా చెయ్యలేకపోతున్నావు...

బాషా... నిన్నటి హోమ్‌వర్క్ చేశావా?.. "అంటూ కురుసైన్యం మధ్య అభిమన్యునిలా తిరుగుతున్న ప్రభాకర్ "పంతులుగారూ..." అన్న పిలుపుతో తలతిప్పి వచ్చిన వ్యక్తివేపు ప్రశ్నార్థకంగా చూశాడు.

"మా పిల్లోణ్ణి ప్రవేట్లో చేర్చుకోండి. రేపొచ్చి స్కూల్లో జాయిన్ చేస్తా. చదువు బాగా చెప్పండి. ఇంటికాడ పొద్దస్తమానం 'చిల్లాకోడు' ఆడుకుంటాడు.

పుస్తకం పట్టుకోడు. మమ్మల్ని ఎదిరిస్తుంటాడు. మీరు బాగా భయం పెట్టండి" అంటూ చకచకా ఆర్డర్స్ జారీచేసి, తన కొడుకునక్కడ దిగవిడిచి వెళ్ళిపోయాడా ఆసామి.

"నీపేరేంటి?" ఆ పిల్లాడినుద్దేశిస్తూ అడిగాడు ప్రభాకర్.

"ప్రశాంత్" నిర్లక్ష్యంగా తల ఎగరేస్తూ చెప్పాడు వాడు.

"ఎన్నో తరగతి?"

"నాలుగు"

"ఆటలు బాగా ఆడతావా?" అంటున్న ప్రభాకర్ని నుదుటిమీద పడుతున్న క్రాఫ్ కిందనుంచి కళ్ళెత్తి వాలుగా చూశాడు ప్రశాంత్.

ప్రభాకర్ మొహంలో కోపచిహ్నాలు లేకపోవడం... అతని స్వరంలో కనపడుతున్న ఫ్రెండ్లీనెస్... పెదాలమీద మెరుస్తున్న చిరునవ్వు చూశాక ఎంబ్రాసింగ్‌గా ఫీలయ్యాడు ప్రశాంత్. అతనికి తెలియకుండానే కంఠంలోకి మెత్తదనం వచ్చేసింది...

"సాయంత్రం తంపూట... కాసేపు ఆడకుంటాను," తలకొద్దిగా దించుకుంటూ అన్నాడు.

"ఇలా రా.. మాట!"

"ఏంటి?"

"నేను నీకు కొన్ని క్వశ్చన్స్ ఇస్తాను. గబగబా చదివి, వీలైనంత త్వరగా వాటికి ఆన్సర్స్ చెప్పావంటే... నేనే నీకు ఇంకా కొత్త కొత్త ఆటలు నేర్పుతాను"

"నిజం?! అయితే... ఆడుకోవడం తప్పుకాదా? ఆడుకుంటే.. మా ఇంట్లో అంతా తిడతారెందుకు? ఆడితే...మీరు కూడా నన్ను తంతారని చెప్పారు..."

"తన్నను. ఆడుకోవడం తప్పుకాదు. పైగా... ఆటలు శరీరానికి మంచి ఎక్సర్‌సైజ్ కూడా. కానీ... వాటికో సమయముంటుంది. ముందు చదువు... తరువాత ఆటలు. నీకెందుకు... నువ్వు నేను చెప్పినట్లుగా విను. నీకిప్పుడు ఎలాంటి ఆటలు నేర్పుతానో చూద్దుగాని...'

ప్రభాకర్ కంఠంలోని సిన్సియారిటీ కనిపెట్టిన ప్రశాంత్ మొహంలోకి కొత్త కాంతి ఫెంగువ ఎగిరొచ్చింది... ఇంతవరకూ... తల్లీ, తండ్రీ పెద్దలు, ఆఖరుకు ఈ కొత్త టీచర్ కూడా తనను ఆడకోనివ్వకుండా చంపుకుతినే శత్రువులనుకున్నాడతను. వాళ్ళను తప్పించుకుంటూ.. దొంగతనంగా ఆడేవాడు... ఇప్పుడా అవసరం లేకుండా తను హాయిగా ఆడుకోవచ్చని చెపుతున్న ప్రభాకర్‌ని చూస్తుంటే ఒక మృదువైన భావం అతని మనసును తాకినట్లయింది.... ఉత్సాహంగా పుస్తకాలు తెరిచి ప్రభాకర్ దగ్గరకొచ్చాడు ప్రశాంత్.

"పద్మా... సాయంత్రం త్వరగా వచ్చేస్తాను. నేనొచ్చే సరికి నువ్వు రెడీగా వుండు. విక్రాంత్ బర్త్‌డే ఈ రోజు. వాళ్ళు పార్టీకి పిలిచారు" అన్నాడు ప్రభాకర్ స్కూలుకు బయలుదేరుతూ.

"వాళ్ళింటికా!" నిరుత్సాహంగా అంది పద్మ.

"ఔను. ఏం?!"

"వాళ్ళు బాగా డబ్బున్నవాళ్ళు. మనని సరిగ్గా రిసీవ్ చేసుకోరేమో!"

"నీ మొహం! డబ్బుకీ దీనికీ ఏం సంబంధం? విక్రాంత్ నా స్టూడెంట్. ఒక్కడే కొడుకని... వాడిమీద పిచ్చి ప్రేమతో వాళ్ళు వాడిని ఇక్కడే వుంచి చదివించుకుంటున్నారు. ప్రత్యేక శ్రద్ధతో తీర్చిదిద్దమని వాడిని నా దగ్గర ట్యూషన్‌కి పెట్టారు. వాడి గురువుని నేను. మనని వాళ్ళెందుకు రిసీవ్ చేసుకోరు? అందరికన్నా ఎక్కువ గౌరవమే ఇస్తారు చూడు మనకి. పిచ్చి పిచ్చి అనుమానాలు పెట్టుకోక రెడీ అవు. వెళ్ళకపోతే బాగుండదు"

"నిజమేలెండి. వెడదాం. మీరు త్వరగా వచ్చెయ్యండి. అన్నట్లు... ఏం చీర కట్టుకోను" ఉత్సాహంగా అన్నది పద్మ.

"నీ ఇష్టమొచ్చింది కట్టుకో. నన్ను మాత్రం వదిలెయ్యి. నీకు చీరలు సెలక్ట్ చేసి పెట్టడానికి కూర్చుంటే... ఈ పూటకిహ స్కూలుకి వెళ్ళినట్టే. నవ్వుతూ అన్నాడు ప్రభాకర్...

పెట్టె తెరిచి చీరలన్నీ బయటకు లాగింది పద్మ.

"వాళ్ళు బాగా డబ్బున్నవాళ్ళు. అక్కడికంతా పెద్ద పెద్దవాళ్ళొస్తారు. మంచి చీర కట్టుకోవాలి. తనకంత ఖరీదైన చీరలేం లేవు...

తనీమధ్య కొనుక్కున్న వెంకటగిరి జరీ చీర కట్టుకుంటే?

దాని ఖరీదు మూడువందలు...


అది తను కట్టుకుంటే చాలా బావుంటుందని అస్తమానం చెపుతుంటారాయన. నిజంకూడా అంతే"

చీరలన్నీ ఒక్కొక్కటీ పట్టిచూసి, పెదవి విరిచి ప్రక్కన పెడుతూ... చివరకున్నఫ్ కలర్‌కి సన్నని జరీబార్డరున్న వెంకటగిరి జరీ చీరని సెలక్ట్ చేసుకుని లేచిందామె...

స్నానం చేసొచ్చి రెడీ అవసాగింది.

"తనకట్టే నగలు లేవు..ఒక ముత్యాల దండ, పుస్తెల తాడు!! ఓ జత గాజులు వున్నాయంతే...

వాళ్ళంతా దండిగా నగలు దిగేసుకుంటారు కాబోలు! పోనిద్దూ తనకున్నవేవో తను పెట్టుకుంటుంది... అయినా... ఈ చీరలు... నగలు... వాటి విలువ వాళ్ళెందుకు పట్టించుకుంటారు? అలా పట్టించుకునే వాళ్ళయితే తమనసలు పిలవనే పిలవరుగా...? వాళ్ళ బిడ్డకు విద్యాబుద్ధులు నేర్పి, వాడి బంగారు భవిష్యత్తుకు సోపానాలు కట్టే గురువుగా... గురుపత్నిగా ప్రభాకర్‌కు, తనకు ప్రత్యేక గౌరవమిస్తారు వాళ్ళు... అనుకుంటూ ... ఆఖరుసారిగా అద్దంలో తన ప్రతిబింబాన్ని తృప్తిగా చూసుకుని వెనుతిరిగిందామె...



"హాయ్ పద్మా! సింప్లీ సుపర్బ్!" ఆమెను దగ్గరకు తీసుకుంటూ అన్నాడు ప్రభాకర్.

"ఉండండి! చీర నలిగిపోతుంది..." సున్నితంగా అతన్ని విడిపించుకుంటూ అన్నదామె.

* * *

ఒక్క మాటలో చెప్పాలంటే... ఇంద్రభవనంలా వెలిగిపోతోంది విక్రాంత్ వాళ్ళిల్లు...

అడుగడుగునా డబ్బు తాలూకు ప్రభావం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది...

అక్కడికొచ్చిన అతిథులంతా ఖరీదైన మనుషులు... కొన్ని వేలు ఖరీదుచేసే చీరలవంక... ఆ ఆడవాళ్ళు పెట్టుకున్న రకరకాల నగలవంక...వాళ్ళ అలంకరణాలవంక... వాళ్ళ కళ్ళల్లో కనిపిస్తున్న అహంభావంవంక విభ్రాంతితో చూస్తూ నిలబడింది పద్మ... వాళ్ళముందు తనూ తన భర్త అతి హీనంగా వున్నామేమో అనే గిల్టీనెస్ హఠాత్తుగా ఆమెను కమ్మేసింది. మోకాళ్ళు వచ్చుబడుతున్నట్లుగా వున్నాయామెకు. అంతా టేబుల్ చుట్టూ చేరి, విక్రాంత్‌చేత కేక్ కోయించే హడావిడిలో వున్నారు.

హఠాత్తుగా తల ఎత్తి వీళ్ళవేపు చూసిన విక్రాంత్ తల్లి పెదాలమీద అప్పటివరకూ జాలువారుతున్న చిరునవ్వు చప్పున మాయమైంది... కనుబొమలు ముడుచుకున్నాయి...

"ఎవరు వాళ్ళు?" చిరాగ్గా భర్తనడిగిందామె. తెలీదన్నట్లు భుజాలు ఎగరవేశాడామె భర్త శ్యామసుందర్.

"అదుగో మా సార్!" సంభ్రమంగా అన్నాడు విక్రాంత్.

అంతా తలతిప్పి చూశారు...

అలా చూస్తున్నవాళ్ళ చూపుల్లోకి పాకివస్తున్న చులకనభావం ప్రభాకర్ మనసును తాకింది... ఇలా పిలవంగానేవచ్చేసి... పైగా పద్మనుకూడా తీసుకొచ్చి ఎంత పొరపాటు చేశాడు తను!

ఎవరూ వచ్చి తమను కూర్చోమనలేదు..

"కేక్ కొయ్యి ముందు" ప్రభాకర్‌వేపు రాబోతున్న విక్రాంత్‌ను కటువుగా వారిస్తూ అన్నది అతనితల్లి హేమంత.

ఆమె కళ్ళలో... పెదవి విరుపులో... ముడిచిన కనుబొమ్మల్లో తమపట్ల స్పష్టంగా కనిపిస్తున్న అవమానాన్ని గుర్తించిన పద్మ "వెళ్ళిపోదాం" అన్నది ప్రభాకర్‌తో నెమ్మదిగా.

ఆమె గొంతు దుఃఖంతో తడిసి వున్నది...

కొంచెం తేరుకున్న శ్యాంసుందర్ ముందుకొచ్చి "రండి కూర్చోండి. మీరు మా విక్రాంత్ టీచరని నాకు తెలీదు. వాడిని స్కూల్లో... ట్యూషన్‌లో చేర్పడంలాంటి వ్యవహారాలన్నీ మా నౌకరు కుర్రాడు చూసుకుంటాడు కనుక...మిమ్మల్ని నేనెప్పుడూ చూడలేదు" అన్నాడు పొడిగా.

అక్కడినుంచి వెళ్ళిపోవాలని బలంగా అనిపిస్తోంది

పద్మకి...

"బాగోదు... మరీ మొహాన ొట్టినట్లుంటుంది. కొంచెం సేపుండి వెళ్ళిపోదాం" అ ఱున్న ప్రభాకర్ని అనుసరించక తప్పలేదామెకు..

సోఫాలో ఓ ప్రక్కగా ఒదిగి ూర్చున్న పద్మను ములకనగా చూస్తూ...

"శంభూ కాఫీ, టిఫినూ తెచ్చి ్య వీళ్ళకి" అన్నది హేమంత. చుట్టూ ఉన్న ఆడవాళ్ళ తా మాటలాపేసి పద్మనే గమనిస్తున్నారు..

"వాళ్ళనెవరు 'పిలిచారు?" హే ంత గొంతు.

"నేనే శంభూని పంపాను : మ్మీ! నేనుకూడా చెప్పాను రమ్మని" వి్రకాంత్ స్వర ..

"నీ మొహం... నీకేం తెలీదు ఇంత పెద్దవాళ్ళం పిలిచేటప్పుడు అలాంటివాళ్ళని పిల కూడదు. అంతగా అయితే చేసినవేవో శంభుచేత ళ్ళింటికి పంపిస్తే సరిపోయేదిగా? వాళ్ళంతా ఎగతాళి ేస్తారు. వాళ్ళందరి ముందూ దిష్టిబొమ్మల్లా ఎలా వు న్నరో చూడు మి సారూ ఆయన భార్య. నీకు తోచదు. చెపితే వినవు..."

తాము ఇంటికెడుతున్నామని వి కాంత్కు చెప్పాలని అటువేపుగా వెళ్ళిన పద్మ గద ంచి వినిపిస్తున్న సంభాషణకు నిలువునా నీరైపోయిం ... దక్షుని అవమా నానికి గురై... కన్నీరు కారుస్తూ ఉ ందించుకుని నిలబడ్డ సతీదేవిలా వున్నదామె... ఒంట్లో క్తం అంతా ఎవరో తోడే స్తున్నట్లుందామెకు... వెంటనే తెలివి తెచ్చుకుని ఒక్క ఉదుటున ప్రభాకర్ దగ్గరకొచ్చేసింది. మారు మా ్లాడకుండా ఆమెననుసరించాడతను. అతనికీ మన సు ఎవరో నొక్కి పెడుతున్నట్లనిపిస్తోంది...

న్నం తినకుండా.... ఒకరితో ఒకరు మాట్లాడకుం డా బెడ్మీద పడుకున్నారిద్దరూ.

శ్శబ్దంగా దుఃఖిస్తోందామె...

'పద్మా! అయాం సారీ! నువ్వు వద్దంటున్నా వినకుండా... నేనే...'' పశ్చాత్తాపంగా అన్నాడు ప్రభాక ర్.

'మీరేం చేస్తారులెండి. ఈ వ్యవస్థ ఇలా తగలడింది. .. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ... వాళ్ళు ఉన్న శిఖరాలధిరోహించడానికి... వాళ్ళ బంగారు భవి ష్యత్తుకి ప్రథమ సోపానాలుగా నిలబడుతున్న టీచర్లని "ప్ర తకలేక బడిపంతులు!" అని న్యూనత పరుస్తూ "పం అయ్యవారు!" అని తీసిపారేస్తూ, వాళ్ళను తక్కువగా... లోకువగా చూడడం ఒక గొప్ప అలవాటు గా మారిపోయింది అందరికీ! వాళ్ళు నేర్పే చదువు కావ లి... కానీ... వాళ్ళను మాత్రం గౌరవించరు! వాళ్ళే లేకపోతే తమ పిల్లల భవిష్యత్తుకు పునాది వుం దని తెలిసికూడా, వాళ్ళపట్ల ఇంత అనాగరికంగా ప్రవర్తించే ఈ మూర్ఖుల్ని చూస్తుంటే... '' ఆవేశంతో కంఠం తడబడిందామెకు...



నటన

నిర్మాత కొత్త నటీనటుల్ని ఇం టర్వ్యూ చేస్తున్నాడు—

"బాగా నటిస్తావా అబ్బాయ్? నాకు అద్భుతంగా నటించాలి. ప్రే క్షకులు పడిపోవాలన్నమాట. అలా."

"నటించాను సార్. స్టేజ్మీద నేను చచ్చిపోవడాన్ని చూసి ఓ ప్రేక్షకుడు పడిపోయాడు—"

"ఎవడతను?"

"నా ఇన్సూరెన్స్ ఏజెంట్!"

—ఆర్లైల్ (సికిందరాబాద్)

ఏం చెపుతాడు ప్రభాకర్!?

ఏమని ఓదార్చగలడామెను?!

"నీ ఆలోచనా విధానం తప్పు" అని ఆమెకు చె సాహసం లేక మౌనంగా వుండిపోయాడతను.

*



# శ్వాసలో ని ుపును సుగంధం ప్రామిస్, పళ్ళకు ఇచ్చును ఆరోగ్యం ప్రామిస్.



## లవంగ నూనెనుకల్గిన ప్రామిస్.

ప్రామిస్ టూత్పేస్ట్ రెండు విధాల పనిచేసే లవంగనూ ను కలిగియున్నది. ఇది పళ్ళ ందులలో దూరి ఇగుళ్ళను పాడుచేసే సూక్ష్మక్రిములను తొలగిస్తుం . దానితోపాటు శ్వాసకు దుర్గంధమును కలిగించే సూ క్ష్మక్రిములను తొలగించి శ్వాసలో సుగంధమును నింపుతుంది.

ఇదే ప్రామిస్ గొప్పదనం



Promise

బల్సారా—
టూత్పేస్ట్ విశేషజ్ఞ
BALSARA

CHAITRA-B BLS 951 TE